మేటి కోర్సుల మేళా!

దేశంలో ఎన్నో విశ్వవిద్యాలయాలు దూర విద్యలో చదువులు అందిస్తున్నాయి. వాటిలో ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) అందించే కోర్సులు ఎంతో ప్రత్యేకమైనవి. ఈ సంస్థ విద్యార్థులు, ఉద్యోగార్థులు, ఉద్యోగులు, స్వయం ఉపాధి ఆశించేవారు... ఇలా అందరికీ సరిపోయే చదువులెన్నో నేర్పుతోంది. తక్కువ విద్యార్హతలతోనూ పలు కోర్సులు ఉన్నాయి. మాతృభాషలోనూ అధ్యయనం కొనసాగించవచ్చు. ఏడాదికి రెండుసార్లు ప్రవేశం లభిస్తుంది. ప్రస్తుతం జనవరి సెషన్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఇగ్నో.. పోస్టు గ్రాడ్యుయేషన్, గ్రాడ్యుయేషన్, పీజీ డిప్లొమా, డిప్లొమా, పీజీ సర్టిఫికెట్, అడ్వాన్స్‌డ్ సర్టిఫికెట్, సర్టిఫికెట్, అవేరెనెస్ ప్రోగ్రాములు అందిస్తోంది. టీవీ ఛానెళ్ల లోనూ ఈ సంస్థ అందించే వీడియో పాఠాలు వీక్షించవచ్చు. నేరుగా విద్యాసంస్థల్లో చదవడం వీలుకానివారు, రెగ్యులర్ విధానంలో ఆ కోర్సులు అందుబాటులో లేకపోయినా ఇగ్నోవైపు చూడవచ్చు.

ఇందులో ఆర్ట్స్, సైన్స్, హ్యూమానిటీస్, లాంగ్వేజెస్, సోషల్ సైన్సెస్, మెడిసిన్, న్యూట్రిషన్, నర్సింగ్, అగ్రికల్చర్, లా... ఇలా రంగాలూ, వృత్తులవారీ కోర్సులు ఉన్నాయి. స్వయం ఉపాధి దిశగా పౌల్ట్రీ, డెయిరీ ఫార్మింగ్.. మొదలైనవి తెలుగు మాధ్యమంలోనూ అందిస్తున్నారు. ఉపాధ్యాయులు, వైద్యులు, నర్సులు, మార్కెటింగ్ నిపుణులు, మెడికల్ రిప్రజెంటేటివ్స్, టూర్ ప్లానర్స్, అకౌంటెంట్స్...ఇలా అన్ని వృత్తులు, రంగాలకు ఉపయోగపడే కోర్సులు వివిధ స్థాయుల్లో లభిస్తున్నాయి. పీజీ, పీజీ డిప్లొమా కోర్సులకు యూజీ విద్యార్హతతో దరఖాస్తు చేసుకోవచ్చు. కొన్ని కోర్సులకు మాత్రం సంబంధిత/ అనుబంధ విభాగాలను యూజీలో పూర్తిచేసుకున్నవారికే అవకాశం ఉంటుంది. యూజీ, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల్లోకి ఇంటర్మీడియట్ విద్యార్హతతో చేరిపోవచ్చు.

విస్తృత కోర్సులు, అందుబాటులో స్టడీ సెంటర్లు,ఆన్‌లైన్‌లో అభ్యసనానికి వీలు, కాంటాక్ట్ తరగతులు, సర్టిఫికెట్‌కు గుర్తింపు.. ఇగ్నో ప్రత్యేకతలు

ఇవీ కోర్సులు

- **ఎంకాం:** జనరల్, ఫైనాన్స్ అండ్ ట్యాక్సేషన్.
- **ఎంబీఏ:** జనరల్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్ మేనేజ్‌మెంట్.
- **ఎమ్మే:** ఉర్దూ, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, సోషియాలజీ, సైకాలజీ, ఎకనామిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఆంత్రొపాలజీ, గాంధీ అండ్ పీస్ స్టడీస్, రూరల్ డెవలప్‌మెంట్, సోషల్ వర్క్, సోషల్ వర్క్(కౌన్సెలింగ్), ఎడ్యుకేషన్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్, టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్, ఫిలాసఫీ, ఫోక్‌లోర్ అండ్ కల్చర్ స్టడీస్, ఎన్విరాన్‌మెంటల్ అండ్ ఆక్యుపేషనల్ హెల్త్, సస్టెయినబిలిటీ సైన్స్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, డెవలప్‌మెంట్ స్టడీస్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, అర్బన్ స్టడీస్, విమెన్ అండ్ జెండర్ స్టడీస్, జెండర్ అండ్ డెవలప్‌మెంట్ స్టడీస్, ట్రాన్స్‌లేషన్ స్టడీస్, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, జర్నలిజం అండ్ డిజిటల్ మీడియా, జర్నలిజం అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, డెవలప్‌మెంట్ జర్నలిజం, అరబిక్, రష్యన్.
- **ఎమ్మెస్సీ:** ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, మ్యాథమెటిక్స్ విత్ అప్లికేషన్ ఇన్ కంప్యూటర్ సైన్స్, రెన్యూవబుల్ ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట్, ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ మేనేజ్‌మెంట్‌లతోపాటు ఎంఎల్‌ఐఎస్సీ, ఎంసీఏ
- **యూజీ:** బీఏ, బీకాం, బీబీఏ, బీఎస్సీ, బీసీఏ, బీఎల్‌ఐఎస్సీ, బీఏ టూరిజం స్టడీస్, బీఎస్‌డబ్ల్యూ, బీఏ ఒకేషనల్ స్టడీస్ (టూరిజం మేనేజ్‌మెంట్), బీఏ ఒకేషనల్ స్టడీస్ (మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్) కోర్సులను ఈ సంస్థ అందిస్తోంది. ఆనర్స్ విధానంలో బీఏ: ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, ఆంత్రొపాలజీ, ఇంగ్లిష్, హిందీ, సంస్కృతం, ఉర్దూ, కోర్సులను ఎంచుకోవచ్చు. బీఎస్సీ బయో కెమిస్ట్రీ, పెర్ఫ్యూమింగ్ ఆర్ట్స్ (హిందూస్థానీ మ్యూజిక్) కోర్సు అందిస్తున్నారు.

పౌల్ట్రీ, డెయిరీ

ఔత్సాహికుల కోసం తెలుగు మాధ్యమంలో ఇగ్నో పౌల్ట్రీ ఫార్మింగ్ కోర్సు అందిస్తోంది. ఏడాది పొడవునా చేతికి ఆదాయం అందించడం పౌల్ట్రీ ప్రత్యేకత. ఈ రంగంలో సిరులు కురవాలంటే కోళ్ల పెంపకం, వాటి పోషణ, ఫారాల నిర్వహణపై శాస్త్రీయ అవగాహన తప్పనిసరి. ఆ దిశగా ఈ కోర్సు ఉపయోగపడుతుంది. కోర్సు వ్యవధి 6 నెలలు. ఫీజు రూ.3600. ఎనిమిదో తరగతి విద్యార్హతతో ఇందులో చేరవచ్చు.

- ఇదే విద్యార్హతతో తేనె తయారీ కోసం బీ కీపింగ్ కోర్సును ఆంగ్ల మాధ్యమంలో అందిస్తున్నారు. 6 నెలల వ్యవధి గల ఈ కోర్సు ఫీజు రూ.1400.
- డెయిరీ ఫార్మింగ్ అవేరెనెస్ కోర్సును తెలుగు మాధ్యమంలో అందిస్తున్నారు. పాడిపరిశ్రమపై ఆసక్తి ఉన్న వారు ఇందులో చేరవచ్చు. జంతువుల పెంపకం, రోగాల బారినుంచి వాటిని సంరక్షించడం, పాల దిగుబడి పెంచడం, దాణా ఎంచుకోవడం..తదితరాలు ఇందులో నేర్పుతారు. ఈ కోర్సులో చేరడానికి ఎలాంటి విద్యార్హతలూ అవసరం లేదు. కోర్సు వ్యవధి 2 నెలలు. ఫీజు రూ.1100.
- డెయిరీ టెక్నాలజీ కోర్సు ఇంటర్మీడియట్ విద్యార్హతతో తెలుగు మాధ్యమంలోనూ అందిస్తున్నారు. వ్యవధి ఏడాది. కోర్సు ఫీజు రూ.15,200.

ఇగ్నో దూరవిద్యకు ఇది ప్రవేశాల వేళ

- **పీజీ సర్టిఫికెట్:** సైబర్ లా, పేటెంట్ ప్రాక్టీస్, క్లైమేట్ ఛేంజ్, జియో ఇన్ఫర్మాటిక్స్, పవర్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్‌మెంట్, ఇండస్ట్రియల్ సేఫ్టీ, ఇన్వెంటరీ ప్లానింగ్ అండ్ వేర్‌హౌసింగ్ ఫర్ ఇంజినీర్స్, అగ్రికల్చర్ పాలసీ, గాంధీ అండ్ పీస్ స్టడీస్, అడల్ట్ ఎడ్యుకేషన్, ఇన్ఫర్మేషన్ అండ్ అసిస్టివ్ టెక్నాలజీస్ ఫర్ ది ఇన్‌స్ట్రక్టర్స్ ఆఫ్ విజువల్లీ ఇంపైర్డ్.
- **డిప్లొమా:** ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్, పంచాయత్ లెవల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ డెవలప్‌మెంట్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, టూరిజం స్టడీస్, క్రియేటివ్ రైటింగ్ ఇన్ ఇంగ్లిష్, ఉర్దూ లాంగ్వేజ్, వాల్యూ యాడెడ్ ప్రొడక్ట్స్ ఫ్రం ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్స్, డెయిరీ టెక్నాలజీ, మీట్ టెక్నాలజీ, వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్, హార్టికల్చర్, విమెన్స్ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్, హెచ్‌ఐవీ అండ్ ఫ్యామిలీ ఎడ్యుకేషన్, బీపీవో ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, మోడర్న్ ఆఫీస్ ప్రాక్టీస్, పారా లీగల్ ప్రాక్టీస్, ఆక్వాకల్చర్, రిటైలింగ్, టీచింగ్ జర్మన్ యాజ్ ఫారిన్ లాంగ్వేజ్, నర్సింగ్ అడ్మినిస్ట్రేషన్, క్రిటికల్ కేర్ నర్సింగ్, థియేటర్ ఆర్ట్స్, వాల్యూ ఎడ్యుకేషన్, స్మార్ట్ సిటీ డెవలప్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్.
- **సర్టిఫికెట్:** లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, లైఫ్ అండ్ థాట్ ఆఫ్ డా. బీఆర్ అంబేద్కర్, పీస్ స్టడీస్ అండ్ కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్, ఫుడ్ అండ్ న్యూట్రిషన్, న్యూట్రిషన్ అండ్ చైల్డ్ కేర్, రూరల్ డెవలప్‌మెంట్, అపారల్ మర్చండైజింగ్, గైడెన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మొబైల్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, టీచింగ్ ఆఫ్ ఇంగ్లిష్ యాజ్ ఎ సెకండ్ లాంగ్వేజ్, ఫంక్షనల్ ఇంగ్లిష్, ఉర్దూ లాంగ్వేజ్, బిజినెస్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఫ్యాషన్ డిజైన్, సెరీకల్చర్, ట్రైబల్ స్టడీస్, ఆర్గానిక్ ఫార్మింగ్, పౌల్ట్రీ ఫార్మింగ్, బీ కీపింగ్, విదేశీ భాషలు, ఫస్ట్ ఎయిడ్, యోగా, హెల్త్‌కేర్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పెయింటింగ్, అప్లయిడ్ ఆర్ట్, థియేటర్ ఆర్ట్స్.. ఇలా కోర్సులెన్నో ఉన్నాయి.



దరఖాస్తులకు చివరి తేదీ: జనవరి 31
వెబ్‌సైట్: http://ignou.ac.in/

విస్తృతంగా... పీజీ డిప్లొమాలు

రూరల్ డెవలప్‌మెంట్, ఎర్లీ చైల్డ్ హుడ్ అండ్ ఫౌండేషనల్ స్టేజ్ ఎడ్యుకేషన్, ట్రాన్స్‌లేషన్, సింధీ-హిందీ-సింధీ ట్రాన్స్‌లేషన్, ఇంటర్నేషనల్ బిజినెస్ ఆపరేషన్స్, అప్లయిడ్ స్టాటిస్టిక్స్, ఎన్విరాన్‌మెంట్ అండ్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్, ఎనలిటికల్ కెమిస్ట్రీ, జియో ఇన్ఫర్మాటిక్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, మెంటల్ హెల్త్, లైబ్రరీ ఆటోమేషన్ అండ్ నెట్‌వర్కింగ్, గాంధీ అండ్ పీస్ స్టడీస్, హయ్యర్ ఎడ్యుకేషన్, ఎడ్యుకేషన్ టెక్నాలజీ, స్కూల్ లీడర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్, ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్, ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్, అడల్ట్ ఎడ్యుకేషన్, అర్బన్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్, డెవలప్‌మెంట్ స్టడీస్, యానిమల్ వెల్ఫేర్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, ఆడియో ప్రోగ్రాం ప్రొడక్షన్, డిజిటల్ మీడియా, డెవలప్‌మెంట్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ మీడియా, ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ మేనేజ్‌మెంట్, అగ్రి బిజినెస్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, ఫార్మాస్యూటికల్ సేల్స్ మేనేజ్‌మెంట్, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, క్రిమినల్ జస్టిస్, ఎన్విరాన్‌మెంటల్ అండ్ ఆక్యుపేషనల్ హెల్త్, ఫోక్‌లోర్ అండ్ కల్చరల్ స్టడీస్, సస్టెయినబిలిటీ సైన్స్, మైగ్రేషన్ అండ్ డయాస్పొరా, ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ అండ్ లా, విమెన్ అండ్ జెండర్ స్టడీస్, బుక్ పబ్లిషింగ్, రైటింగ్స్ ఫ్రం ఇండియా, బ్రిటిష్ లిటరేచర్, ది నావెల్, రైటింగ్స్ ఫ్రమ్ ది మార్జిన్స్, అమెరికన్ లిటరేచర్, న్యూ లిటరేచర్స్ ఇన్ ఇంగ్లిష్, సోషల్ వర్క్ కౌన్సెలింగ్, హాస్పిటల్ అండ్ హెల్త్ మేనేజ్‌మెంట్, జెరియాట్రిక్ మెడిసిన్, మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్, హెచ్‌ఐవీ మెడిసిన్, కంప్యూటర్ అప్లికేషన్స్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, ఇండస్ట్రియల్ సేఫ్టీ, డిస్టెన్స్ ఎడ్యుకేషన్.

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

హైకోర్టులో ఆఫీస్ సబార్డినేట్‌లు

50 ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల భర్తీకి హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు నోటిఫికేషన్ జారీ చేసింది.
అర్హత: ఏదో తరగతి నుంచి పదో తరగతి మధ్య ఏదైనా పరీక్ష లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. పదో తరగతి కంటే ఎక్కువ విద్యార్హత ఉన్నవారు అనర్హులు. వృత్తిపరమైన నైపుణ్యాలను దరఖాస్తులో పేర్కొనాలి. **వయసు:** 11-01-2023 నాటికి 18 నుంచి 34 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, ఆదిమ తెగలు/ బీసీ అభ్యర్థులకు ఐదేళ్ల సడలింపు ఉంటుంది. **ఎంపిక:** సీబీటీ/ ఓఎమ్మార్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా. **ప్రశ్నపత్రం:** కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ)/ ఓఎమ్మార్ పరీక్షలో 45 (జనరల్ నాలెడ్జ్) ప్రశ్నలుంటాయి. ప్రశ్నకు ఒక మార్కు కేటాయించారు. పరీక్ష సమయం 60 నిమిషాలు. **దరఖాస్తు రుసుము:** ఓసీ/ బీసీ అభ్యర్థులకు రూ.600 (ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.400).
ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం: 21-01-2023.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 11-02-2023.
కంప్యూటర్ ఆధారిత/ ఓఎమ్మార్ పరీక్ష తేదీ: మార్చి 2023.
వెబ్‌సైట్: https://tshc.gov.in/getRecruitDetails

సిడ్బీలో 15 స్పెషలిస్ట్ ఖాళీలు

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిడ్బీ) ఒప్పంద ప్రాతిపదికన 15 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
★ చీఫ్ టెక్నికల్ అడ్వైజర్, డిప్యూటీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, ఆడిట్ కన్సల్టెంట్, ఎకనమిక్ అడ్వైజర్ తదితరాలు.
అర్హత: పోస్టును అనుసరించి గ్రాడ్యుయేషన్/ ఇంజినీరింగ్ డిగ్రీ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ/ ఎంబీఏ/ మాస్టర్స్ డిగ్రీ.
ఎంపిక: మెరిట్ లిస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు: ఈమెయిల్ ద్వారా. ఈమెయిల్: recruitment@sidbi.in
దరఖాస్తుకు చివరి తేదీ: 28.01.2023
వెబ్‌సైట్: https://www.sidbi.in/en/careers

ఈవీఎం కన్సల్టెంట్ కొలువులు

బ్రాడ్‌కాస్ట్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బేసిల్) ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాలో 18 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: గ్రాడ్యుయేషన్. **అనుభవం:** కనీసం 3 ఏళ్ల పని అనుభవం.
ఎంపిక: స్కిల్‌టెస్ట్/ ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు ఫీజు:** రూ.885.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 20.01.2023
వెబ్‌సైట్: https://www.becil.com/vacancies

వాక్-ఇన్స్

ఎయిమ్స్-భోపాల్‌లో 16 ప్రొఫెసర్ పోస్టులు

భోపాల్‌లోని ఎయిమ్స్‌లో 16 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ కానున్నాయి.
విభాగాలు: గ్యాస్ట్రోఎంట్రాలజీస్ట్, న్యూరాలజీ, ఆప్తాల్మాలజీ, ఫిజికల్ మెడిసిన్, సర్జికల్ ఆంకాలజీ తదితరాలు.
అర్హత: సంబంధిత స్పెషలైజేషన్‌లో పీజీ డిగ్రీ/ ఎండీ/ ఎంఎస్/ ఎంసీహెచ్/ డీఎం. **అనుభవం:** కనీసం 1-3 ఏళ్ల పని అనుభవం. **వయసు:** 50 ఏళ్లు మించకూడదు. **దరఖాస్తు ఫీజు:** రూ.2000. **ఎంపిక:** ఇంటర్వ్యూ ఆధారంగా.
ఇంటర్వ్యూ వేదిక: ఎయిమ్స్, భోపాల్. **ఇంటర్వ్యూ తేదీ:** 19.01.2023
ఇంటర్వ్యూ సమయం: ఉదయం 9 గంటల నుంచి.
వెబ్‌సైట్: https://aiimsbhopal.edu.in/index_controller/career

ఎన్‌డీఆర్‌ఐ-హరియాణాలో...

హరియాణాకు చెందిన ఐకార్ ఆధ్వర్యంలోని నేషనల్ డెయిరీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌డీఆర్‌ఐ)10 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
★ ప్రాజెక్ట్ అసిస్టెంట్, యంగ్ ప్రొఫెషనల్, జూనియర్ రిసెర్చ్ ఫెలో తదితరాలు.
అర్హత: పోస్టును అనుసరించి గ్రాడ్యుయేషన్/ పీజీ డిగ్రీ/ మాస్టర్స్ డిగ్రీ/ పీహెచ్‌డీ. **వయసు:** 21-45 ఏళ్లు ఉండాలి. **ఎంపిక:** ఇంటర్వ్యూ ఆధారంగా.
ఇంటర్వ్యూ తేదీ: జనవరి 20, 23, 24, 25
వెబ్‌సైట్: https://ndri.res.in/jobnopportunities/

ఫిజిక్స్ గ్రాడ్యుయేట్‌ని. సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఎస్సీ చదవాలనుంది. ఇందులో సీటు సంపాదించాలంటే ఏంచేయాలి? - శ్రద్ధ

- మీరు సెంట్రల్ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ చదవాలంటే, ఎన్‌టీఏ నిర్వహించే సెంట్రల్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ టెస్ట్ (సీయూఈటీ- పీజీ) రాయాలి. గత సంవత్సరం నుంచే అన్ని సెంట్రల్ యూనివర్సిటీల్లో పీజీ అడ్మిషన్ల కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఏప్రిల్/ మే నెలల్లో ఈ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. త్వరలో నోటిఫికేషన్ రావొచ్చు. మీరు తరచుగా cuet.nta.nic.in వెబ్‌సైట్ సందర్శిస్తూ.. ఎంట్రెన్స్ సమాచారాన్ని తెలుసుకోండి. ఈ పరీక్షలో మీరు సాధించిన మార్కుల ఆధారంగా పీజీ అడ్మిషన్లు నిర్వహిస్తారు. నమూనా కోసం గత సంవత్సరపు ప్రవేశ పరీక్ష పత్రాన్ని పరిశీలించండి. దేశవ్యాప్తంగా పరీక్ష రాసే అభ్యర్థులతో పోటీ పడాలి కాబట్టి, ఇప్పటినుంచే సన్నద్ధం కండి. గత సంవత్సరంలో ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించినప్పటికీ, ప్రవేశాలను యూనివర్సిటీలు విడివిడిగా నిర్వహించుకున్నాయి. ఈ విద్యాసంవత్స

సెంట్రల్ వర్సిటీలో సీటు ఎలా?

రంలో కేంద్రీకృత కౌన్సెలింగ్ ద్వారా అడ్మిషన్లు నిర్వహించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రవేశ పరీక్షలో మెరుగైన మార్కులు సాధించి, మీకు నచ్చిన యూనివర్సిటీలను ఆప్షన్లుగా పెట్టుకోండి. సాధారణంగా సెంట్రల్ యూనివర్సిటీ ప్రవేశాల్లో రాష్ట్రాల వారీగా రిజర్వేషన్లు ఉండవు. సొంత రాష్ట్రంలో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీలో ప్రవేశానికి కూడా దేశవ్యాప్తంగా పరీక్ష రాసిన అభ్యర్థులతో సమానంగా పోటీ పడాలి. ఏదైనా కారణం వల్ల, ఈ విద్యా సంవత్సరానికి కేంద్రీకృత కౌన్సెలింగ్ ద్వారా ప్రవేశాలు నిర్వహించకపోతే.. మీకు నచ్చిన యూనివర్సిటీలకు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు.

- ప్రా. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఐఐటీ ఖరగ్‌పూర్‌లో...

ఎంబీఏ, ఎంహెచ్‌ఆర్‌ఎం

ఇంజినీరింగ్‌తోపాటు మేనేజ్‌మెంట్, మెడిసిన్, లా...కోర్సులను ఐఐటీ ఖరగ్‌పూర్ ఎన్నాళ్ల నుంచో నడుపుతోంది. ఈ సంస్థ అందించే మాస్టర్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (ఎంహెచ్‌ఆర్‌ఎం), మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ) కోర్సులు ప్రతిష్ఠాత్మకమైనవిగా గుర్తింపు పొందాయి. వీటిని పూర్తిచేసుకున్నవారు ప్రాంగణ నియామకాల్లో ఆకర్షణీయ వేతనాలతో ఆఫర్ లెటర్లు అందుకుంటున్నారు. తాజాగా ఈ కోర్సుల్లో ప్రవేశాలకు ప్రకటన వెలువడింది!



ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఫిబ్రవరి 7
ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు: మార్చి నాలుగో వారంలో.
ఫలితాలు: మేలో.
వెబ్‌సైట్: http://www.iitkgp.ac.in/mhrm

మాస్టర్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (ఎంహెచ్‌ఆర్‌ఎం) కోర్సును ఖరగ్‌పూర్ ఐఐటీ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ అందిస్తోంది. ఇంజినీరింగ్, టెక్నాలజీ సంస్థలకు అవసర మయ్యే మానవ వనరుల నిపుణులను అందించే లక్ష్యంతో దీన్ని రూపొందించారు. కోర్సు వ్యవధి రెండేళ్లు. మొత్తం 4 సెమిస్టర్లు. ఇందులో చేరినవాళ్లు ప్రముఖ సంస్థల్లో మానవవనరుల విభాగం (హెచ్‌ఆర్ డిపార్ట్‌మెంట్)లో ఉన్నత అవకాశాలు సొంతం చేసుకోవచ్చు.

అర్హత: నాలుగేళ్ల బ్యాచిలర్ డిగ్రీ లేదా ఏదైనా పీజీలో జనరల్, ఓబీసీ అభ్యర్థులు 60 శాతం; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ప్రస్తుతం యూజీ చివరి ఏడాది కోర్సులు చదువుతున్నవారూ అర్హులే. క్యాట్ 2022 స్కోర్ తప్పనిసరి. జనరల్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 80, ఓబీసీ-ఎన్‌సీఎల్ 72, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 53.33 పర్సంటైల్ క్యాట్ స్కోర్ కటాఫ్‌గా నిర్ణయించారు. అకడమిక్ నేపథ్యం, క్యాట్ స్కోరులతో షార్ట్‌లిస్టు చేసిన అభ్యర్థులకు పర్సనల్ ఇంటర్వ్యూ నిర్వహించి కోర్సులోకి తీసుకుంటారు.

గత ఏడాది ఈ కోర్సు పూర్తిచేసుకున్నవారికి రూ.23 లక్షల గరిష్ఠ వార్షిక వేతనంతో సంస్థలు ఉద్యోగాల్లోకి తీసుకున్నాయి. సగటు వేతనం రూ.15.43 లక్షలు పొందారు. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా సంస్థలు వీరికి స్టైపెండ్ అందిస్తున్నాయి. గరిష్ఠ స్టైపెండ్ రూ.2.12 లక్షలు కాగా సగటు స్టైపెండ్ రూ.1.15 లక్షలు. ట్యూషన్ ఫీజు ప్రతి సెమిస్టర్‌కు రూ.75,000 చెల్లించాలి. దీనికి వసతి, భోజనం, ఇతర ఖర్చులు అదనం. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

ఎంబీఏ

అర్హత: ఇంజినీరింగ్/ టెక్నాలజీలో బ్యాచిలర్ డిగ్రీ లేదా సైన్స్/ఎకనామిక్స్/ కామర్స్‌లో మాస్టర్ డిగ్రీ. వీరు యూజీలో మ్యాథ్స్/ స్టాటిస్టిక్స్ చదివుండాలి. సంబంధిత కోర్సుల్లో 60 శాతం మార్కులు లేదా 6.5 సీజీపీఏ తప్పనిసరి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైతే 55 శాతం మార్కులు లేదా 6 సీజీపీఏ అవసరం. ప్రస్తుతం చివరి ఏడాది కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఫిబ్రవరి 5
వెబ్‌సైట్: https://som.iitkgp.ac.in/MBA/impdates.php

ఎంపిక: క్యాట్-2022లో స్కోర్ తప్పనిసరి. జనరల్, ఈడబ్ల్యూఎస్‌లు 90, ఓబీసీ-ఎన్‌సీఎల్ 80, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైతే 75 పర్సంటైల్ ఉండాలి. ఈ స్కోరుతోపాటు అకడమిక్ ప్రతిభ, ఇతర అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు. షార్ట్ లిస్టు చేసిన అభ్యర్థులకు పర్సనల్ ఇంటర్వ్యూలు ఉంటాయి. తుది ఎంపికలో అప్లికేషన్ రేటింగ్ 20, క్యాట్ స్కోరు 40, ఇంటర్వ్యూ 40 శాతం వెయిటేజీ ఉంటుంది. ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు మార్చిలో నిర్వహిస్తారు. ఫలితాలు మేలో వెలువడతాయి.

రెండేళ్ల ఎంబీఏ కోర్సు రెసిడెన్షియల్ విధానంలో కొనసాగుతుంది. ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రాంగణంలోని వినోద్ గుప్తా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఈ కోర్సు అందిస్తుంది. 4 సెమిస్టర్లు ఉంటాయి. కోర్సు ఫీజు మొత్తం సుమారు రూ.12 లక్షలు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ట్యూషన్ ఫీజు మినహాయిస్తారు. 2023-25 విద్యా సంవత్సరానికి 200 సీట్లు కేటాయించారు. ఇక్కడ ఎంబీఏ పూర్తిచేసుకున్నవారికి బహుళజాతి సంస్థలు రూ.లక్షల వేతనంతో ఉద్యోగంలోకి తీసుకుంటున్నాయి. వీరిని ఎక్కువగా సాంకేతిక సేవలు అందించే సంస్థలు నియమించుకుంటున్నాయి.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

రియాక్ట్ నేటివ్ డెవలప్‌మెంట్
సంస్థ: రెష్ష కనెక్ట్
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: 23.01.2023
అర్హతలు: రియాక్ట్ నేటివ్ డెవలప్‌మెంట్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
- internshala.com/i/3849fc

ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ ఫేకల్టీ
సంస్థ: హైక్‌వైజ్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: 29.01.2023
అర్హతలు: ఆన్‌లైన్ టీచింగ్, టీచింగ్ నైపుణ్యాలు
- internshala.com/i/d86977

విజయవాడలో

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)
స